



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com


గుంటూరు పల్నాడు


మంగళవారం 29 జులై 2025 - పేజీలు 8


## ఉద్యోగులపై దూషణలకు పాల్పడ్డ ఉద్యోగిని
# మేనేజర్‌ను వదలని వైనం

**తెనాలి, మేజర్ న్యూస్** తెనాలి మున్సిపల్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిని పలువురు ఉద్యోగులపై దూషణలకు దిగింది. అంతటితో ఆగకుండా సీటు మారిస్తే మీ అంతు చూస్తానంటూ బెదిరించింది. వివరాలోకి వెళ్ళితే మున్సిపల్ కార్యాలయంలోని మేనేజర్ ఛాంబర్‌లో పనిచేసే ఓ మహిళా ఉద్యోగిని సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో అవకతవలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆమె సోమవారం తన కార్యాల యానికి వచ్చి ఒక మహిళా ఉద్యోగినిపై దూషణలకు దిగింది. మేనేజర్ వారించిన అతనును కూడా బెదిరించింది. అంతటితో ఆగకుండా తన స్థానంలో వేరే మహిళ ఉద్యోగి రానున్నదనే ప్రచారం నేపథ్యంలో ఆమెకు ఫోన్‌చేసి బెదిరించింది. దీంతో అవాక్కు అయిన మేనేజర్, ఇతర మహిళా ఉద్యోగినిలు ఆమెపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడినట్లు సమాచారం. తన స్థానాన్ని మార్చిన వారందరి అంతుచూస్తానంటూ దూషణలకు దిగినట్లు పేరు చెప్పేందుకు ఇష్టపడని ఉద్యోగి తెలిపారు. మొత్తం మీద ఆమె వ్యవహారం వివాదస్పదంగా మార్చడం మున్సిపల్ కార్యాలయంలో చర్చానీయాశంగా మారింది. ఈ విషయాన్ని మేనేజర్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. సచివాలయ బదిలీల్లో మిగతా 3లో

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ గుడ్డు బ్యాచ్
# విమర్శలు సిగ్గుచేటు





- సీఎం రాష్ట్రం కోసం శ్రమిస్తున్నారు
- అట్టహాసంగా శావల్యాపురం సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం

**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఐదేళ్లు పాలించి రాష్ట్రానికి ఒక్క కంపెనీ తేక పోగా ఉన్నవాటినీ వెళ్లగొట్టిన వైకాపా గుడ్డుబ్యా చ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో ఏడాదిలోనే 9.30 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందా లు కుదిరి 10లక్షల ఉద్యోగాలకు బాటలు పడుతుంటే అది గుర్తించకుండా అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద జల్లాలని చూడడం దారుణమని మండిపడ్డారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకే వారికి పారిశ్రామిక ప్రగతి గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ప్రతిష్టత పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్తే దానిపై వైసీపీ నేతలు విషం చిమ్ముతుండడం దుర్మార్గమన్నారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం సహకార సంఘం అధ్యక్షుడిగా పోట్లూరుకు చెందిన గడిపూడి విశ్వనాథం సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు,

మిగతా 3లో

## నేడు విచారణకు రావాలని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారుకు సిఐడి నోటీసులు



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు సిఐడి నోటీసులు. జారీ చేశారు. రేషన్ మాఫీయా చేతిలో హత్యకు గురైన బర్నబాసు కేసు లో మంగళవారం విచారణకు రావాలని ఈ నోటీసులో పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో పొన్నూరు కు చెందిన బర్నబాస్ హత్యకు గురయ్యారు. ఇప్పటికే సిఐడి విచారణ చేపట్టాలని ఆదేశించారు.

## మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపుతా



**అసెంబ్లీ మైనారిటీ కమీటీ చైర్మన్ పదవిని బాధ్యతగా భావిస్తా..**

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**మైనారిటీ, టీడీపీ నేతల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్ కు ఘన సత్కారం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతిక్షణం కృషి చేస్తానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా సోమవారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో ముస్లిం మైనారిటీ, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే నసీర్ ను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నసీర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ముస్లిం నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మొదటి నుంచి మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి

మిగతా 3లో

## ప్రతి అర్జీని పరిష్కరించాలి: అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, ఎలాంటి సందర్భంలో కూడా బియండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండ చూడాలని విధులలో నిర్లక్ష్యంగా ఉండేవారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి, ప్రజల నుండి 368 పిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార

మిగతా 3లో






## ఆరవ్ చౌదరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి అధినేత జగన్

**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు బ్యూరో :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తన కుమారుడు ఆరవ్ చౌదరి పుట్టినరోజు ను పురస్కరించుకొని తాడేపల్లి జగన్ నివాసంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా జగన్ ఆరవ్ చౌదరిని ఆశీర్వదించి కాసేపు ముచ్చటించారు. ఆరవ్ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ముమ్ముందు ఆరవ్ చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జగన్ మోహన్ రెడ్డి దీవించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ వైయస్ జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల సంక్షేమానికి కృషి



**– మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ ఛైర్మన్ లు గా ప్రమాణ స్వీకారం చేసిన జవ్వాది కిరణ్ చంద్, యర్రగుంట్ల భాగ్యరావులను రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. చైర్మన్ జవ్వాది, వైస్ చైర్మన్ యర్రగుంట్లను సుందరావు యాదవ్, నాయకులు శాలువాలతో సత్కరించి, బొకేలు అందజేశారు. అనంతరం చైర్మన్ జవ్వాది మాట్లాడారు. మార్కెట్ యార్డు పరిధిలో రైతుల సమస్యలు పరిష్కరించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని, తమపై నమ్మకంతో యార్డు బాధ్యతలు అప్పగించిన, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రైతులకు కావలసిన సబ్సిడీని, వ్యవసాయ పరికరాలను వారికి అందే విధంగా కృషి చేస్తూ, డొంక రోడ్లు, లింకు రోడ్లను అభివృద్ధి పరుస్తామన్నారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి సుందర యాదవ్ మాట్లాడుతూ పార్టీలో మండల తెలుగు యువత అధ్యక్షునిగా ప్రారంభమై, వివిధ పార్టీ పదవులను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కిరణ్ చంద్ ను యార్డ్ చైర్మన్ గా, కార్యకర్త స్థాయి నుంచి పార్టీలో వివిధ పదవులు నిర్వహించి దళిత వర్గాల్లోకి పార్టీని తీసుకెళ్లి అభివృద్ధి కృషి చేసిన భాగ్యరావుకు వైస్ చైర్మన్ గా బాధ్యతల అప్పగించిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రైతాంగ అవసరాలను తీర్చి, యార్డును అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి కృషి చేయాలన్నారు. మంత్రి లోకేష్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, దేశం నాయకులు దానబోయిన రామారావు, రుద్రు మురళీకృష్ణ, మర్రి యేసుబాబు, కొర్రపాటి రమణ, దానబోయిన శంకర్, కాకర్ల గంగయ్య, పిన్నిబోయిన నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 71వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సోమవారం నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ స్త్రీశక్తి ద్వారా మహిళలకు స్వయం ఉపాధిలో మెళకువులు నేర్పి, తమ కాళ్లపై నిలబడి ఆర్థిక శక్తి పెంపుదించుకునేలా తోడ్పాటునందిస్తున్నారన్నారు. ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వడమే కాకుండా శిక్షణ కూడా అందజేసి, సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీ రాణి, మంగళగిరి మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు నైనాల లావణ్య, అంగన్వాడి కమిటీ కార్యదర్శి దివి లక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఉడత లావణ్య, విజయలక్ష్మి, గోరంట్ల లావణ్య, ట్రైనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ రేవ్ పార్టీ కీలక సూత్రధారి అప్పికట్ల అశోక్ కుమార్

**– అశోక్ కుమార్ వద్ద డ్రగ్స్, గంజాయి, కండోమ్స్ స్వాధీనం**
**– డ్రగ్స్ అలవాటు ఉన్న యువతులే అశోక్ కుమార్ టార్గెట్**
**– డ్రగ్స్ మత్తులో ఉన్న యువతులపై అశోక్ కుమార్ అత్యాచారం**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంచలనాన్ని రేకెత్తించిన కొండాపూర్ రేవ్ పార్టీ కీలక సూత్రధారి గుంటూరు జిల్లా మంగళగిరి– తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి కాజ కు చెందిన అప్పికట్ల అశోక్ కుమార్ గా టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. ఏపీ నుంచి హైదరాబాద్ కు వీకెండ్ లో యువతను తీసుకువచ్చి అసభ్యకర నృత్యాలను చేయించడం, ఆపై డ్రగ్స్ మత్తులో వారిపై అత్యాచారానికి పాల్పడటం అశోక్ కుమార్ కు వెన్నతో పెట్టిన విద్యగా మారినట్లు టాస్క్ ఫోర్స్,ఎక్సైజ్ పోలీసులు భావిస్తున్నారు. ఇక అదే గ్రామానికి చెందిన నాగళ్ల మణికంఠ సాయి అనే యువకుడు కూడా అశోక్ కుమార్ కు రేవ్ పార్టీల్లో సహకరిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కొండాపూర్ ఎస్వీ సర్వీస్ అపార్ట్మెంట్ లో రేవ్ పార్టీ జరుగుతుందనే పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించి తొమ్మిది మందిని అరెస్టు చేసి తొమ్మిది కార్లను సీజ్ చేశారు. రేవు పార్టీ కీలక సూత్రధారి అప్పికట్ల అశోక్ కుమార్ వద్ద డ్రగ్స్, గంజాయి, కండోమ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ అలవాటు ఉన్న యువతులే అశోక్ కుమార్ టార్గెట్‌గా పెట్టుకుని మత్తులో ఉన్న యువతులపై అత్యాచారాలకు పాల్పడుతున్నట్లు టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. అశోక్ కుమార్ AP 39 SR 0001 నెంబరు కలిగిన నల్లరంగు ఫార్చునర్ కారుకు లోక్ సభ ఎంపీ స్టిక్కర్ అంటించుకుని తిరుగుతున్నట్లు టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు గుర్తించినట్లు సమాచారం.



**ఒక్కగానొక్క కొడుకు అని అల్లారు ముద్దుగా పెంచితే....**

కాగా కొండాపూర్ రేవ్ పార్టీ కీలక సూత్రధారి అప్పికట్ల అశోక్ కుమార్ తమ తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కుమారుడు. దీంతో వారు తమ కుమారుడిని చిన్నతనం నుంచి ఎంతో అల్లారు ముద్దుగా పెంచారు. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా చెడు అలవాట్లకు బానిసగా మారిన అశోక్ కుమార్ గత కొంతకాలంగా ఏపీ నుంచి హైదరాబాద్ కు యువతను తీసుకువచ్చి అసభ్యకర నృత్యాలను చేయిస్తూ డ్రగ్స్ మత్తులో వారిపై అత్యాచారాలకు పాల్పడుతుండటం పరిపాటిగా మారింది. ఏది ఏమైనా ఉభయ రాష్ట్రాల్లో సంచలనాన్ని రేకెత్తించిన కొండాపూర్ రేవ్ పార్టీకి మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ కు చెందిన అప్పికట్ల అశోక్ కుమార్ కీలక సూత్రధారిగా వ్యవహరించాడనే విషయం ఎంటీఎంసీ ప్రాంత ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది.

# మేలైన సాగు పద్ధతులపై రైతులకు శిక్షణ




**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని కొత్తగణేశునిపాడు రైతు సేవా కేంద్రంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ,యం. శివకుమారి హాజరై మాట్లాడుతూ రైతులకు వివిధ పంటల్లో మేలైన సాగు పద్ధతులు, సస్యరక్షణ చర్యలను వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. అలాగే జిల్లా వనరుల కేంద్రం ఏఓ అరుణ మాట్లాడుతూ తక్కువ ఖర్చు తో నాణ్యమైన అధిక దిగిబడులు పొందుటకు తీసుకువలసిన జాగ్రత్తలను రైతులకు తెలియజేసారు. మండల వ్యవసాయ అధికారి కె. రామమ్మ నా క్రాప్ ఇన్సూరెన్స్ గురించి మాట్లాడుతు ప్రత్తి పంటకు జూలై 31వ తేదీ వరకు, కంది,మిర్చి, వరి, పంటలకు ఆగష్టు 15వ తేదీ వరకు గడువు ఉందని ఈ లోపు సీఎస్‌సీ సెంటర్‌లో ప్రీమియమ్ చెల్లించి పంటల భీమా పథకం లో చేరాలని కోరారు. కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సి కార్డులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని గానీ, గ్రామ రెవిన్యూ అధికారిని గానీ సంప్రదించి పొందాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేంద్ర , పంచాయతీ కార్యదర్శి ఎస్. అంబరావు ,రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆర్. ఆషాబి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సత్తైనపల్లి టౌన్ లయన్స్‌క్లబ్ ఆఫ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తైనపల్లి టౌన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక ఐఎంఏ హాలు నందు ఘనంగా జరిగింది. లయన్ కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎం ఈ ఓ ఎ.శ్రీనివాస రావు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీనియర్ లయన్ కంబాల వెంకటేశ్వరరావు, ఇండక్షన్–ఇన్స్టలేషన్ ఆఫీసరుగా వ్యవహరించారు. నూతన అధ్యక్షునిగా బండ్లమూడి వీరాంజనేయులు, కార్యదర్శి గా ముద్దా రమేష్, కోశాధికారి గా బత్తుల రోశయ్యలతో పాటు ఉపాధ్యక్షులుగా పెద్దింటి వెంకటేశ్వర్లు, గుర్రం మహేశ్వర రావు కె.రాజశేఖర్, జాయింటు కార్యదర్శి గా తోట పద్మ, డైరెక్టర్లు గా యం వెంకటేశ్వర రావు, కర్నాటి వెంకటరెడ్డి, పి.రామకోటయ్య, టి.భావన్నారాయణ, వై.పి మురళీకృష్ణ, డి.శ్రీనివాస రావు, కె విష్ణు, కొండవీటి రాజు ప్రమాణం చేశారు. అనంతరం నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలలో భాగంగా షేక్ మస్తాన్ వలి ఆర్థిక సహాయంతో పేదవానికి కుట్టుమిషను, పేద మహిళలకు, వృద్ధులకు చీరెలు, దుప్పట్లు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమ వ్యవహార కర్తలుగా వై.పి.మురళీకృష్ణ, మంచికంటి వెంకటేశ్వర రావులు వ్యవహరించారు. తొలుత అబ్దుల్ కలాం, మెల్విన్ జోన్స్ ఫోటోల కు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 316–హెచ్ జిల్లా క్యాబినెట్ లో 2025–26సం...లో పదవులు పొందిన లయన్ కంబాల వెంకటేశ్వర రావు, కోట వెంకటేశ్వర్లు, కె.విష్ణువర్ధనరావు, తోట చిన్న సాంబశివయ్య, పొత్తూరి రామకోటయ్యలను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని వినతి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు సోమవారం బైపాస్ రోడ్డు పంచాయతీరాజ్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజని కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1121కోట్లు విడుదలై ఏడు నెలలు అయినా కానీ రాష్ట్రప్రభుత్వం ఇంత వరకు వాటిని గ్రామపంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేయలేదని, వాటిని త్వరగా బదిలీ చేయించాలని విజ్ఞప్తి చేశారు. నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, సర్పంచులు గ్రామాల్లో పారిశుధ్య పనులు ఇతర కార్యక్రమాలు, కార్మికుల జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితుల్లో సతమతమవుతున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రావలసిన రిజిస్ట్రేషన్ల సర్ ఛార్జి అమౌంట్ కూడా పెద్ద మొత్తంలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా రిజిస్ట్రేషన్ల శాఖ ఐజి తో మాట్లాడి గ్రామపంచాయతీ ఖాతాలకు బదిలీ చేయించాలని విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లాలోని అమరావతి మండలంలో గల చావపాడు గ్రామపంచాయతీకి కూడా నూతన పంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు . పై సమస్యల పై సానుకూలంగా స్పందించిన కమిషనర్ కృష్ణ తేజ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే 15 వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ ఖాతాల్లో జమ అయ్యేలాగా చూస్తానని హామీ ఇచ్చారు. సర్పంచుల గౌరవ వేతనాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు జూలై 2025 నెలవరకు నిధులను కూడా మంజూరీ చేసి ఉన్నామని తెలిపారు. గౌరవ వేతనం జమ కాని సర్పంచ్‌లు ఎవరైనా ఉంటే మీ జిల్లాల్లోని జిల్లా పంచాయతీ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో చోరీ

**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు పక్కన ఉన్న శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని, ఆవరణలోని సీసీ కెమెరాలు పగులగొట్టి, వెనుక వైపు నుంచి వచ్చి తాళాలు పగలగొట్టి, లోపలికి ప్రవేశించి మూడు హుండీలు పగులగొట్టి నగదు సొమ్ముని అపహరించినట్లు ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఆలేటి మల్లికార్జునరావు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు.





## పి 4 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమానికి సంబంధించి గ్రామ సభలు, దాతల మ్యాపింగ్, నీడ్ అసెస్మెంట్ సర్వేను సకాలంలో పూర్తి చేయటానికి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ మినీ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పీ4 కార్యక్రమం, హౌసింగ్, ఉపాధి హామీ పథకం, గ్రామ వార్డు సచివాలయాల సర్వే కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో గుర్తించిన బంగారు కుటుంబాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు దాతలతో మ్యాపింగ్ ఆగష్టు 10వ తేది లోపు పూర్తి చేయాలన్నారు. లే అవుట్ లలో ఇళ్ళ నిర్మాణాలలో స్లాబ్ లు పూర్తి అయినవి, స్లాబ్ లెవల్ ఉన్నవి, బీఎల్ టూ ఆర్ఎల్ దశల్లో ఉన్న వాటిని ప్రతివారం లక్ష్యాలను నిర్దేశించుకొని పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్షన్ 1,2 లో ఉన్న ఇళ్ళకు అదనపు ఆర్థిక సహాయం అందించిన వారు వేగవంతంగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకునేలా నిరంతరం



పర్యవేక్షించాలన్నారు. తల్లికి వందనం పథకంకు వివిధ కారణాలతో అనర్హతపై దరఖాస్తుదారులు అందించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకలు నిర్మాణం, పశువుల దాణా సాగు, ఉద్యాన పంటల సాగుకు గ్రామాల వారీగా ఎంపీడీవోలు వెంటనే ప్రతిపాదనలు అందించాలన్నారు. సమావేశంలో సీతఈఓ శేషశ్రీ, హౌసింగ్ పీడీ ప్రసాదు, డీపీఓ సాయికుమార్, డ్వామా పీడీ శంకర్ పాల్గొన్నారు.

## ఆగస్టు 1 నుండి సింగిల్ యూ జ్ ప్లాస్టిక్ నిషేధం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజలందరూ ప్రజారోగ్యానికి భంగం కల్గించే ప్లాస్టిక్ సంచుల విక్రయం, వినియోగాన్ని గుంటూరు నగర ప్రజారోగ్య, పర్యవరణ పరిరక్షణ దృష్ట్యా ఆగస్ట్ 1వ తేదీ నుండి సంపూర్ణంగా నిషేదిస్తున్నామని, నగర ప్రజలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని, మంగళవారం (29వ తేదీ) సాయంత్రం 4 గంటలకు హోటల్స్, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్స్ నిర్వాహకులతో, 5 గంటలకు ప్లాస్టిక్ సంచుల ఉత్పత్తిదారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై సమావేశం ఏర్పాటు చేశామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై గత 3 నెలల నుండి ర్యాలీలు, సభలు, వివిధ ప్రచార సాధనాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. మిషన్ గ్రీన్ గుం టూరులో భాగంగా నగరంలో దశలవారీగా 5 లక్షల మొక్కలు నాటుతున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరి అన్నారు. ఆగస్ట్ 1 నుండి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ని ఏర్పాటు చేస్తున్నామని, వారు రైడ్ లు చేసి, భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తారన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ సంచుల బదులు గుడ్డ లేదా జ్యూట్ సంచులను వినియోగించాలని కోరారు.

**కాకాని, పొన్నూరు రోడ్ల పై ఉన్న డ్రైన్ ల ఆక్రమణలు వెంటనే తొలగించాలి**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని కాకానిరోడ్, పొన్నూరు రోడ్ ల్లో రోడ్ల, డ్రైన్లపై ఆక్రమణలను 3 రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జీఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బందే తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన డ్రైన్లు పొంగి మురుగు రోడ్ల మీదకు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజల నివాసాల్లోకి వెళ్లడం వలన పలు సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా ఉంటుందన్నారు. నగరంలో ఇప్పటికే వార్డ్ ల వారీగా మేజర్, మైనర్ డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టామన్నారు. బస్టాండ్ నుండి వై జంక్షన్ వరకు, బి.ఆర్ స్టేడియం నుండి జాతీయ రహదారి వరకు రోడ్లకు ఇరువైపులా, డ్రైన్ల మీద ఉన్న ఆక్రమణల వలన పూడికతీత పనులు చేపట్టడానికి ఆటంకంగా ఉంటుందన్నారు. కనుక ఆక్రమణదారులు స్వచ్ఛందంగా 3 రోజుల్లో తొలగించుకోవాలన్నారు. తొలగించుకోని ఆక్రమణలను జీఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది తొలగిస్తారని, అందులో జరిగే నష్టానికి ఆక్రమణదారులే భాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## నీటి సరఫరాలో అసౌకర్యం కలగకూడదు

- అర్ధరాత్రి సరఫరాను రీషెడ్యూల్ చేయండి: అధికారులకు ఎమ్మెల్యే నసీర్ ఆదేశం
- 51 డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన, మంచినీటి సరఫరాపై ఎమ్మెల్యేను అడిగిన స్థానికులు
- వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** "అర్ధరాత్రి 12 గంటలకు మంచినీటి సరఫరా చేస్తుంటే ప్రజలు ఇబ్బందులు పడతారు. ఆ సమయంలో నీళ్ల పట్టుకోవడం కష్టంగా ఉంటుంది. వెంటనే మంచినీటి సరఫరా రీషెడ్యూల్ చేయండి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి" అని మునిసిపల్ అధికారులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 51 వార్డు శ్రీనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి సుపరిపాలన– తొలి అడుగు కార్యక్రమం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానికులు మంచినీటి సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించారు. తమ ప్రాంతానికి అర్ధరాత్రి 12 గంటల సమయంలో మంచినీటి సరఫరా చేస్తున్నారని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. శ్రీనగర్ ప్రాంతానికి ప్రస్తుతం ఉన్న సమయాలను మార్చి రీషెడ్యూల్ చేయించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలు అమలు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తీసుకురాబోతున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సింగపూర్ పర్యటన విజయవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. దాసరి రాజా మాస్టర్, మద్దిరాల మ్యాని, డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, డివిజన్ అధ్యక్షులు బొంతల సాయిబాబు, క్లస్టర్ మహంకాళి నరసింహారావు, కోక్లస్టర్ వంగర ఏడుకొండలు, గోళ్ళ ప్రభాకర్, అఫ్రోజ్, మాధవరావు, రాచకొండ లక్ష్మయ్య, రమేష్, సైదులు, మాలయాద్రి, కోటపాటి ప్రభాకర్ పాల్గొన్నారు.



## ప్రతి అర్జీని పరిష్కరించాలి: అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటిషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మరో 24 గంటల్లో గడువు ముగిసే పిటిషన్లు బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్ళకుండా ముందుగా పరిష్కరించాలన్నారు. వట్టి చెరుకూరు మండల సర్వేయర్, డి.ఎల్.డి.ఓ తెనాలిలకు వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్ళాయని వాటిపై వివరణ కోరుతూ సంబంధిత మండల అధికారులకు షోకాజ్ నోటీస్ లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ సరిగా వుంటే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్ళవని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ నిర్వహణకు సంబంధించి అర్జీదారుని ఫిర్యాదును సరిగా ఎండార్స్ చేయడం లేదని, సంబంధిత శాఖలో సరైన అధికారికి పంపడం లేదని పై అధికారులు తనిఖీలు నిర్వహించకుండా క్రింది స్థాయి అధికారుల స్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని, గ్రీవెన్స్ రెడ్రసల్ అధికారులే సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తులే మళ్ళీ మళ్ళీ వస్తున్నాయని అలా రాకుండా అర్జీదారుని సమస్యను పూర్తిగా పరిష్కరించి తిరిగి అదే సమస్యపై అర్జీ దాఖలు కాకుండా చూడాలన్నారు. ప్రజలలో సంతృప్తి స్థాయి శాతం తగ్గుతుందని, ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి నిర్ణీత సమయంలో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓజ్యోతిబాసు, హౌసింగ్ పి.డి ప్రసాద్, డి.ఆర్.డి.ఏ. పి.డి. విజయలక్ష్మి, సి.పి.ఓ. శేషశ్రీ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, డి.ఎఫ్.ఓ హిమ శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, డి.ఎం.అండ్. హెచ్.ఓ., డా. విజయలక్ష్మి, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి.పవన్ కుమార్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్స్ స్కూల్స్ ప్రిన్సిపాల్ ఆనందబాబు, డి.ఇ.ఓ రేణుకా పాల్గొన్నారు.

## ఉద్యోగులపై దూషణలకు పాల్పడ్డ ఉద్యోగిని మేనేజర్‌ను వదలని వైనం

మొదటిపేజీ తరువాయి

ఉన్నతాధికారి సహకారంతోనే సదరు మహిళా ఉద్యోగి అవినీతికి పాల్పడినట్లుగా తెలుస్తోంది. ఆ సొమ్మును అధికారులకు బదిలీ చేసినట్లు, అందుకే సీటు మార్చేందుకు జంకుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై కమీషనర్ లక్ష్మీపతిరావు ను వివరణ కోరగా సంఘటన తన దృష్టికి వచ్చిందని తెలిపారు. సదరు ఉద్యోగిని బదిలీ చేస్తామని ఆయన చెప్పారు. సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకుంటారో లేక పాత పరిచయాలతో పబ్బం గడుపుతారో తెలియాలంటే వేచిచూడాల్సిందే.

## మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపుతా

మొదటిపేజీ తరువాయి

అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే నసీర్ కు అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ పదవి రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ పదవికి నూరు శాతం తగిన న్యాయం చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి ఆర్థిక ప్రగతికి తన వంతు ప్రయత్నిస్తానని, అసెంబ్లీ వేదికగా పాటుపడతానని తెలిపారు. సీఎం చంద్రబాబు మైనారిటీల పక్షపాతి అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మాత్రమేనని మొదటి నుంచి మైనారిటీ లకు మద్దతుగా నిలిచిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఇమామ్ లు, మౌజన్లకు గౌరవ వేతనం అందించామని తెలిపారు. మైనారిటీ రుణాల ద్వారా వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని అన్నారు. తనకు ముస్లిం అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**విజయవాడలో ఎమ్మెల్యే నసీర్ కు సన్మానం**

వక్ఫ్ బోర్డ్ సమావేశానికి విజయవాడ హాజరైన ఎమ్మెల్యే నసీర్ ను ఘనంగా సత్కరించారు. అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా నియమితులైన నసీర్ ను వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ గుడ్డు బ్యాచ్ విమర్శలు సిగ్గుచేటు

మొదటిపేజీ తరువాయి

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ హాజరయ్యారు. సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మందుల దుకాణాన్ని ప్రారంభించారు. సొసైటీ కార్యాలయం వద్ద ఇంకుడు గుంత తవ్వకం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఇక్కడ పరిశ్రమలను వెళ్ల గొట్టడమే కాదు.. రాష్ట్రంలో దోచుకున్న సంపదతో ఆఫ్రికా, దుబాయ్‌లో పరిశ్రమలు పెట్టి అక్కడ ఉద్యోగాలు ఇచ్చిన ఘనులు వైకాపా పెద్దలని మండిపడ్డారు. అదే దిక్కుమాలిన బ్యాచ్ కూటమి ప్రభుత్వం నిబంధనల ప్రకారం పరిశ్రమలకు భూకేటాయింపులపైనా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఉర్సా డేటా సెంటర్‌కు ఎకరా రూ.50 లక్షల చొప్పున, ఐటీ కార్యాలయానికి ఎకరా రూ.1 లక్షల చొప్పున భూకేటాయింపులు జరిగాయన్న జీవీ ఆ విషయంలో ఎకరా రూ.99 పైసలకే కేటాయించినట్లు గుడివాడ అమర్నాథ్ నిరూపించాలని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. 5ఏళ్లలో 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూట మి ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీలు ఇస్తోందన్నారు. అదే సంకల్పంతో 75 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్లి పెట్టుబడులు, కంపెనీలు తీసుకొస్తుంటే అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం వైకాపా నేతలకే చెల్లిందని తూర్పార బట్టారు. కూటమి ప్రభుత్వం కృషి కారణంగానే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ 19వ స్థానం నుంచి 4వ స్థానానికి వచ్చిందని, అమర్నాథ్ లాంటి వైకాపా గుడ్డు గ్యాంగ్‌కు ఇదే సమాధానమని చురకలు వేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలందరూ క్షేమంగా ఉండాలన్నదే తమ ప్రాధాన్యమన్నారు. పార్టీ అధికారంలోకి ఉంటే ఆ గొడుగు కింద అంతా క్షేమంగా, ధైర్యంగా ఉండగలుగుతామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేయవచ్చో ఇక్కడే ప్రత్యక్షంగా తాను చూశానని, 43 రకాల సేవలు అందించవచ్చని గుర్తుంచుకోవాలన్నారు. గత తెదేపా హయాంలో సహకార సంఘాలు లాభాల్లో నడిచాయని, మధ్యలో కొంత మందగించాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో మళ్లీ రాకెట్‌లా దూసుకెళ్లేలా పాలకవర్గాలు కృషి చేస్తాయని తెలిపారు. వ్యవసాయంలో అనేక మార్పులు రావాల్సిన అవసరం ఉందని, ఆర్థిక వనరులు పెరగాలని, ఆ వనరులు పెరగాలంటే పంటల మార్పిడి రావాలన్నారు డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ ,నిశంకర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# గోశాలలో మృత్యుఘోష

- అనారోగ్యంతో తరచూ గోవుల మృత్యువాత
- అరకొర షెడ్లతో ఎండకు ఎండుతూ....వర్షాలకు తడుస్తోన్న గోవులు
- షెడ్డు నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నా సహకారం అందించని యాజమాన్యం





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం శ్రీ కృష్ణానంద ఆశ్రమం ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా నిర్వహిస్తోన్న గోశాల గోవుల మృత్యుఘోషకు నిలయంగా మారింది. ఇటీవల గోశాలలోని పలు ఆవులు మృత్యువాత పడ్డాయి. తాజాగా ఓ ఆవుదూడ మృతి చెంది రెండు రోజులు గడిచినా సిబ్బంది చూసీ చూడనట్లు గా వ్యవహరించారంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు.గోశాలలో సరైన వసతి సౌకర్యాలు లేక గోవుల ప్రాణాలకు రక్షణ కరువైపోతోంది. నిలువ నీడ లేక ఆవులు ఎండకు ఎండి పోయి వానకు తడిచిపో తున్నాయి. ప్రధానంగా గోశాల ప్రాంగణంలో ఇటీవల కురిసిన వర్షాలకు చిత్తడి చిత్తడిగా తయారైంది. గోమూత్రం,పేడతో గోశాల అపరిశుభ్రతకు కేరాఫ్ గా మారింది. గోవులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కొందరు దాతలు గోశాలలో షెడ్లు నిర్మించేందుకు ముందుకు వస్తున్నా.... తమ పెత్తనానికి ఎక్కడ గండి పడుతోందోననే దురాలోచనతో షెడ్ల నిర్మాణాన్ని అంగీకరించడం లేదు. ఫలితంగా గోవులు వర్షాలకు తడుస్తూ... ఎండకు ఎండుతున్నాయి. ఇక గోవులకు మేత కూడా అంతంత మాత్రంగా ఉండటంతో బక్కచిక్కి పోతున్నాయి. ఏది ఏమైనా నోరులేని గోవుల సంరక్షణకు గోశాల నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. కాగా గోశాలలో దుర్భర పరిస్థితుల్లో ఉన్న గోవుల పరిరక్షణ విషయమై నిర్వాహకులు సతీష్ కుమార్ కు మేజర్ న్యూస్ ఫోన్ చేయగా స్పందించలేదు.

# ప్రజా సమస్యల పరిష్కార సంస్థలో కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన విద్యార్థులు




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

మా బేడ బుడగ జంగాల సమస్యను పరిష్కరించాలంటూ విద్యార్థులు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార సంస్థలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 341 ప్రకారం 1976 సం. యాక్ట్ నెం. 108 షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల సవరణ చట్టం ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1976సం. నుండి 2007 వరకు బేడ బుడగ జంగం కులస్తులు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతూ విద్యా, ఉద్యోగ, సంక్షేమ పథకాలు పొందుతున్నారన్నారు. అనంతరం 2008లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి రాజ్యాంగపరమైన ప్రక్రియ లేకుండా బేడ బుడగ జంగం కుల ధ్రువీకరణ పత్రాలను నిలుపుదల చేసిందన్నారు. అనేక బేడ బుడగ జంగం కుల సంఘాల అభ్యర్థన మేరకు 2017లో ఉన్న అప్పటి ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జేసీ. శర్మ వారిచే కమిషన్ నియమించిందన్నారు. కమిషన్ నివేదికను 2018 డిసెంబర్ 31న పార్ట్–1ను, 2020 జూన్ 20న పార్ట్–2 నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు తేడా బుడగ జంగం కులం వారికి ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ మేము చదువుకోవడానికి కుల సర్టిఫికెట్లు ఇవ్వాలని, చదువుకున్న వ్యర్థం అవుతుందని అని తెలిపారు. కావున మాయందు దయవుంచి మాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ కులం విషయం మా పరిధిలో లేదని, నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తామని మా దానం తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా గుట్టురట్టు

- 13 మంది అరెస్ట్, 21 కేజీల గంజాయి స్వాధీనం
- పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ సతీష్



**తెనాలి, మేజర్ న్యూస్ :** గంజాయి ముఠా గుట్టును తెనాలి రూరల్ పోలీసులు చేదించారు. 13 మందిని అరెస్ట్ చేసి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒక చైన్ పద్ధతిలో కొనసాగుతున్న గంజాయి సరఫరా, వినియోగం, విక్రయ విధానాన్ని తెనాలి రూరల్ పోలీసులు అడ్డుకున్నారు. తెనాలి డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గంజాయి ముఠా వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రం బరంపురం కు చెందిన బసంతి నాయక్ ప్రధాన నిందితునిగా గుర్తించారు. నాయక్ ఒకవైపు ద్విచక్రవాహనాలను దొంగిలిస్తూ ఈజీ మనీ కోసం కొందరితో కలిసి గంజాయి విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఒరిస్సా నుండి పనుల నిమిత్తం గుంటూరు వచ్చిన బసంతి నాయక్ కు షేక్ గౌస్ పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో గౌస్ సలహా మేరకు తెనాలి మండలం సంఘం జాగర్లమూడి గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ రషీద్ తో కలిసి





గంజాయి విక్రయించే ముఠాగా ఏర్పడ్డారు. బసంతి నాయక్, షేక్ గౌస్, మహమ్మద్ అబ్దుల్ రషీద్ ప్రధాన నిందితులుగా ఉన్నట్లు చెప్పారు. వీరు ముగ్గురు కలిసి మరికొంత మందిని ముఠాగా ఏర్పరచుకుని ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి తెనాలి పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నారు. మైనర్లు, కూలీ పనులు చేసుకునే వారిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని వీరు గంజాయి విక్రయిస్తున్నట్లు చెప్పారు. అరెస్ట్ చేసిన వారిలో నలుగురు మైనర్లు ఉన్నట్లు చెప్పారు. తెనాలి ప్రాంతానికి చెందిన వారు 10 మంది, విజయవాడకు చెందిన ఒకరు, గుంటూరుకు చెందిన వారు ఒకరు, ప్రత్తిపాడుకు చెందిన ఒకరు ఉన్నట్లు చెప్పారు. ప్రధాన నిందితుల్లో తెనాలికి చెందిన నలుగురు రౌడీషీటర్లు ఉన్నట్లు చెప్పారు. వీరిపై గతంలో గంజాయి, దొంగతనం వంటి కేసులు ఉన్నాయన్నారు. తెనాలి ప్రాంతంలో రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ద్విచక్రవాహనంపై వెళుతున్న ముగ్గురు అనుమానాస్పదంగా కనిపించడంతో వారి విచారించగా గంజాయి ముఠా గుట్టురట్టు అయినట్లు చెప్పారు. గంజాయి విక్రయదారులపై స్పెషల్ పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని చెప్పారు. తెనాలి ప్రాంతం నుండి ఐదుగురిపై ఈ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని వారిలో మొహమ్మద్ అబ్దుల్ రషీద్ ఒకరని చెప్పారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని పట్టణాల్లో తగ్గిందని రూరల్ ప్రాంతాల్లో కొద్ది మేరకు ప్రభావం ఉంటున్నదన్నారు. దాన్ని కూడా అరికడతామని చెప్పారు. గంజాయి గురించి తెలిస్తే ఈగల్ టీమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. గత ఏడు నెలల కాలంలో తెనాలి పోలీసులు 10 గంజాయి కేసుల్లో 53 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద. ఉండి సుమారు రూ. 5. 25 లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయి కేసు ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన తెనాలి రూరల్ పోలీసులకు రివార్డు పత్రం, ప్రస్తకాలను అందించి అభినందించారు. సమావేశంలో సీఐ లు మల్లికార్జునరావు, రాములు నాయక్, రమేష్ బాబు, ఉమేష్, రూరల్ ఎస్ ఐ ఆనంద్ ఉన్నారు.

# యర్రబాలెం గోశాలలో జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ ఆకస్మిక తనిఖీ

- గోశాల అపరిశుభ్రతపై ఆగ్రహం
- మృత్యువాత పడిన గోవులపై ఆరా
- సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో కదిలివచ్చిన అధికార యంత్రాంగం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పారిశ్రామిక వాడలో శ్రీ కృష్ణానంద ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ సత్యనారాయణ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గోశాలలో మృత్యుఘోష... అనారోగ్యంతో తరచూ గోవుల మృత్యువాత... అంటూ సామాజిక మాధ్యమాల్లో కథనం వైరల్ అయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ సత్య నారాయణ, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీంబాషా, తహశీల్దార్ దినేష్ రాఘవేంద్రలు యర్రబాలెం గోశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ గోశాల నిర్వాహకులు సతీష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేడీ అధికారులతో కలిసి గోశాల ఆవరణ మొత్తం కలియతిరిగారు. గోశాలలో ఉన్న గోవుల సంఖ్య, వాటికి ప్రతిరోజు అందిస్తున్న పశు గ్రాసం, గోవుల సంరక్షణకు తీసుకున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని ఓ షెడ్డులో గో మూత్రం, పేడతో నిండిపోయి దుర్వాసన రావడాన్ని గమనించి నిర్వాహకుడు సతీష్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్డు చిన్నదిగా ఉండటం... గోవుల సంఖ్య అధికంగా ఉండడాన్ని జేడీ గమనించారు. గోశాలలో ఇప్పటివరకు మృత్యువాత పడిన గోవుల పై ఆరా తీశారు. ప్రస్తుత వర్షాకాలంలో గోవులు వర్షానికి తడుస్తుండటం వల్ల అనారోగ్యాల భారిన పడే ప్రమాదం ఉందని, అలాగే ఎండాకాలంలో ఎండకు ఎండుతూ గోవులు మృత్యువాత పడే ప్రమాదం ఉందన్నారు. గోవుల సంరక్షణ విషయంలో ఇంత అజాగ్రత్త పనికి రాదని, జిల్లాలోని ఏ ఒక్క గోశాలలో ఇంతటి దారుణమైన పరిస్థితి లేదన్నారు. గోశాల అస్తవ్యస్త నిర్వహణపై నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు జేడీ సత్యనారాయణ తెలిపారు.

# మచ్చలేని నాయకుడు మాజీమంత్రి దివంగత నేత జేఆర్ పుష్పరాజ్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మాజీమంత్రి స్వర్గీయ జె ఆర్ పుష్పరాజ్ మూడవ వర్ధంతి సందర్భంగా పెదకాకాని మండల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో టిడిపి నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ అత్యంత పిన్న వయసులో శాసనసభకు ఎన్నికై ఎన్టీఆర్ చంద్రబాబు కేబినెట్‌లో రెండు సార్లు మంత్రిగా మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా, ఫుడ్ కమీషన్ ఛైర్మన్ గా అనేక పదవులు భాధ్యాతాయుతంగా అవినీతి మచ్చలేని నాయకునిగా రాజకీయ ప్రస్థానాన్ని పూర్తిగా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల కోసమే కృషి చేశారని సొంత ఇల్లు కారు లేని వ్యక్తిగా నీతి నిజాయితీలతో మరో దామోదరం సంజీవయ్య జెఆర్ పుష్పరాజ్ గారని దళితులు గర్వించదగ్గ ఆణిముత్యం రాజకీయాల్లో రాణించాలనే యువతకు పుష్పరాజ్ జీవితం ఆదర్శనీయమని అన్నారు. టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు సుశీలరావు మాట్లాడుతూ నిజాయితీ గల కార్యకర్తలను గుర్తించే వారని ఎంతోమందికి రాజకీయ భవిష్యత్తుని ఇచ్చిన గొప్ప నాయకుడు అని హుందాతనమైన రాజకీయాలతో అజాత శత్రువుగా రాజకీయాలు చేశారని తెలిపారు. మైనారిటీ సెల్ అధికార




ప్రతినిధి మోసిన్, టిడిపి రాష్ట్ర గిరిజన నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కూచిపూడి రాజేష్, లింగంగుంట సాల్మన్ రాజు, దర్శి భాస్కరరావు, ఆత్మకూరి వెంకటేశ్వర్లు, తాళ్ళ శ్రీనివాసరావు, కోలాటపు మాణిక్యరావు, లింగంగుంట అశోక్, రాచపుడి మరియదాస్, ముజీబ్, బోయపాటి రామ్మోహన్, మోజేస్, కనకరాజు, దర్శి వెంకటేశ్వర్లు, ఆలపాటి సత్యనారాయణ, సంకురు యోహాను, బండ్లమూడి లాజరు, ఉమామహేశ్వరరావు తదితరులు పుష్పరాజ్ గారి రాజకీయ ప్రస్థానాన్ని కొనియాడారు తదనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ ఏరియా మహాసభలను విజయవంతం చేయండి : మేకపోతుల శ్రీనివాసరెడ్డి

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :**



ఈ నెల 29న పట్టణంలో జరిగే సిపిఐ ఏరియా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవనంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ సిపిఐ అన్నారు. కమ్యూనిస్టుల ఉద్యమాల ఫలితంగా ఎంతో మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాల తోపాటు ఇండ్లు నిర్మించి కాలనీల ఏర్పాటు జరిగిందన్నారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు హాజరవుతారన్నారు. రైల్వే గేటు నుండి నుండి వందలాదిమంది కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు అభిమానులతో ర్యాలీ ప్రారంభమై సిపిఐ కార్యాలయం వరకూ సాగుతుందన్నారు. అనంతరం రైల్వే రోడ్డులోని రామాలయంలో మహాసభలనుద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు. మహాసభలను విజయవంతం చేసేందుకు కార్మికులు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి ఆర్టీసీ డిపోలో డ్రైవర్ పోస్టులకు ఆహ్వానం

**తెనాలి, మేజర్ న్యూస్ :**



తెనాలి ఆర్టీసీ డిపోలో ఆన్ కాల్ విధానంపై పని చేసేందుకు ఆసక్తి ఉన్న డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని ఆర్టీసీ డీఎం రాజశేఖర్ తెలిపారు. ఏడాదిన్నరకు పైగా హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కల్గి ఉన్నవారు డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాని ఆయన కోరారు. ఎంపిక అయిన వారికి మెడికల్, శిక్షణ ఇచ్చి విధులు కేటాయించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు.

## ప్రత్తిపాడు తహసీల్దారుగా సుజాత




**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నూతన తహసీల్దార్‌గా జి సుజాత బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆమె బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సుజాతను కార్యాలయ సిబ్బంది, వీరోవోలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతం లో ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ జి కరుణ కుమార్ ఆర్ డి ఓ కార్యాలయంలో ఏఓగా బదిలీ అయ్యారు, తుళ్లూరులో తహసీల్దార్‌గా పని చేస్తున్న జి సుజాత ప్రత్తిపాడుకు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా జి. సుజాత మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య ల పరిస్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మంగళగిరి,మేజర్ న్యూస్ :**




మంగళగిరి –తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి బ్రహ్మానంద పురం కేసీ వర్స్ట్ ఉన్నత పాఠశాలలో 1987–1988 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. 40 సంవత్సరాల ముందు వారి పాఠశాల జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. దుబాయ్, చెన్నై, బెంగుళూరు, కడప, వైజాగ్ హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులతో వారికి ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు తాడిబోయిన నాగేశ్వరరావు, కొల్లి నాగేశ్వరరావు లకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తమకు చిన్నతనంలో స్కూలు ఆవరణలో ఐస్ క్రీమ్స్ అమ్మిన తాతారావును, స్కూల్ అటెండర్ గణేష్ ని కూడా సత్కరించారు. పూర్వ విద్యార్థులు షేక్ షౌకత్ అలీ ఖాన్, బెజ్జం రామకృష్ణారావు, మరియదాసు, సిరిపల్లి సంజీవరావు, రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

## మాజీ సీఎం జగన్ ఆశీస్సులతో చింతలపూడి ఆరవ్ చౌదరి జన్మదిన వేడుకలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**


పట్టణానికి చెందిన ప్రముఖ పల్నాడు హాస్పిటల్ అధినేత వైఎస్ ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తనయుడు పుట్టిన రోజు సందర్భంగా తాడేపల్లి లో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నీ కలసి ఆశీస్సులు పొందిన చింతలపూడి ఆరవ్ చౌదరి. ఈ కార్యక్రమంలో చింతలపూడి అభిమానులు ఆనంద హర్షం పొందారు.

## శాశ్వత ఇళ్ల పట్టాలు ఇప్పించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రామలింగేశ్వరపేట శివారులోనున్న పూలే కాలనీ నివాసులకు శాశ్వత ఇళ్ల పట్టాలు ఇప్పించాలని తహశీల్దార్ కె వి గోపాల కృష్ణను కోరారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో న్యాయవాది హరిదాసు గౌరి శంకర్ తో కలిసి జీవో నెం 30 ప్రకారం తమకు శాశ్వత ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆయనను కోరారు. దీంతో పాటు స్థానిక సమస్యలపై కాలనీ వాసులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ గోపాలకృష్ణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## అన్న క్యాంటీన్‌లో శుభ్రత పాటించండి- మున్సిపల్ కమీషనర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అన్నా క్యాంటీన్ ను మున్సిపల్ కమీషనర్ లక్ష్మీపతిరావు సోమవారం పరిశీలించారు. వార్డుల పర్యటనలలో భాగంగా అన్నా క్యాంటిన్ ను సందర్శించి అల్పాహార నాణ్యతను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్‌కు వచ్చే వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆయన ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన మహాలక్ష్మి తమ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో ఏసిపి శివన్నారాయణ, మేనేజర్ జయకర్, ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వా ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బాధితులను పరామర్శించిన అంబటి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకానిలోని పాతూరు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మరణించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం చిట్టిబాబు కుటుంబ సభ్యులను పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పరామర్శించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మనోధైర్యంగా ఉండాలని చిట్టిబాబు లేని లోటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుని పేర్కొన్నారు

చిట్టిబాబు కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు బండ్లమూడి వారి పేట లోని బండ్లమూడి జోసెఫ్ ఇటీవల అనారోగ్యానికి గురై గుండె షష్ట చికిత్స చేయించుకున్న విషయాన్ని తెలుసుకొని పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ బండ్లమూడి జోసెఫ్ ను పరామర్శించారు బండ్లమూడి జోసెఫ్ తిరిగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అంబటి మురళీకృష్ణ వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి రాఘవ మల్లికార్జునరెడ్డి నర్సిరెడ్డి గ్రామ సర్పంచ్ స్వరూపారాణి మైనార్టీ నాయకులు పటాన్ మస్తాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.



## మాంటిసోరి స్కూల్ డైరెక్టర్ ఎస్ ఎమ్ వి బాషా కు డాక్టరేట్ పదవి


### – ప్రకటించిన ఎం బి. ఆర్ యూనివర్సిటీ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

పట్టణంలోని మాంటిసోరి స్కూల్ డైరెక్టర్ ఎస్. ఎమ్. వి. భాషకు హర్యానా రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎంబీఆర్ యూనివర్సిటీ డాక్టరేట్ ని ప్రకటించింది. ఆగస్టు 2వ తేదీన ఢిల్లి యూనివర్సిటీ ప్రాంగణంలో యూనివర్సిటీ చాన్సలర్ మరియు సుప్రీం కోర్టు జడ్జ్ మరియు ప్రముఖుల సమక్షంలో డాక్టరేట్ అందజేయునట్టు యూనివర్సిటీ నిర్వాహక కమిటీ వారు తెలియజేశారు. తనకి డాక్టరేట్ ప్రకటించడం పై బాషా హర్షం వ్యక్తం చేశారు. తనకు డాక్టర్ రావడం కోసం కృషి చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యడ్ల వెంకటరావు మృతి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామమునకు చెందిన యడ్ల వెంకట్రావు రెండు దశాబ్దాల పాటు దుగ్గిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, మాజీ జెడ్పిటిసి గా నీటి సంఘ అధ్యక్షులుగా పనిచేసిన వెంకటరావు (88) మృతి చెందారు . చిలువూరు గ్రామం న కు చెందిన యడ్ల వెంకటరావు తన స్వగృహంలో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు . దుగ్గిరాల మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి 20 సంవత్సరాలు పాటు ఎనలేని కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పిటిసిగా నీటి సంఘం అధ్యక్షులుగా పనిచేసిన కాలంలో రైతాంగ అభివృద్ధికి ఇతోధికంగా పనిచేశారు. వెంకటరావు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పలువురు అభిమానులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు . వెంకట్రావుకు కుమారులు, కుమార్తెలుకలరు. వెంకట్రావు సోదరుడు . ప్రవాసాంధ్రుడు డాక్టర్ జయ హేమ ప్రసాద్ రత్న కుమారిలు రానుండడంతో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వన్డే సైంటిస్ట్‌గా హెూలీ ఫ్యామిలీకి చెందిన గాయత్రి సహస్ర



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** ఈనెల 21వ తేదీన హైదరాబాదులో జిగ్యాస అనే సంస్థ వారు నిర్వహించిన వన్డే సైంటిస్ట్‌కు సత్తెనపల్లి హెూలీ ఫ్యామిలీ పాఠశాల విద్యార్థిని కోలా గాయత్రి సహస్ర ఎంపికైంది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వివిధ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి, జిగ్యాస సంస్థ కో–ఆర్డినేటర్ శ్రీధర్, సంస్థ హెడ్ డాక్టర్ గీతావాణిలు ల్యాబ్‌కు తీసుకువెళ్లారు. అక్కడ సైంటిస్టులు ఈ విద్యార్థులకు ప్రయోగశాలలో ఎటువంటి ప్రయోగాలు చేస్తారో సవివరంగా వివరించారు. అనంతరం గాయత్రీ సహస్రకు మెరిట్ సర్టిఫికెట్‌ను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ రాణి, సునీతలు, పీఈటీ అచ్చిరెడ్డి, స్వర్ణలత, ఉపాధ్యాయులు అభినందించారు.

## సమస్యల పరిష్కారం కోసమే పరిష్కార వేదిక



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరిండెంట్ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చట్టపరంగా పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ (లా & ఆర్డర్, ఇంచార్జి అడ్మిన్) ATV రవి కుమార్, మహిళా స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ శివాజీ రాజు, P G R S సీఐ బిలాలుద్దీన్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన
## తొలి అడుగులో కూటమి ప్రభుత్వ విజయం

**– బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

సుపరిపాలన తొలి అడుగులో సీఎం చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతం అయిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు అన్నారు. మంగళగిరి 20వ వార్డు కొప్పురావు కాలనీలోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వ పథకాలను ఏ విధంగా చేరువయ్యాయో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు తాము వినియోగించుకుంటున్నామని, చంద్రబాబు ప్రభుత్వం పనితీరు చాలా బాగుందని మహిళలు ఆనందంతో తెలియజేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు హనుమాన్, పద్మశాలి సాధికార కమిటీ జిల్లా కమిటీ కన్వీనర్ బట్టు చిదానంద శాస్త్రి, శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బుల్లాకోటి, కట్టెపోగు రాజు గంటా దుర్గాప్రసాద్, రాజు బూత్ కమిటీ కన్వీనర్ మాచర్ల శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకులు బిట్రా దుర్గారావు, బట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య ఉన్నత స్థానాలకు చేరుస్తుంది



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఉన్నత విద్య అభ్యసిస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (ఎన్ ఏ టి ఎస్) అధ్యక్షుడు మందడి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని గారపాడు, 75తాళ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చదువు ప్రాధాన్యతను, ఆవశ్యకతను వివరించారు. అనంతరం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీహరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గారపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, 75తాళ్లూరు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు మరియు కుంచనపల్లి కిరణ్ పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ & జె.సి.లో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

**గుంటూరు మేజర్ న్యూస్ :**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రతి జీవి మనుగడ ప్రకృతి పరిరక్షణ పైనే ఆధారపడి ఉందని ఆర్. వి. ఆర్ & జె. సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. సోమవారం "ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం" సందర్భంగా కళాశాల యెన్. ఎస్. ఎస్ విభాగాల అద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భయంగా కళాశాల విద్యార్థులు కళాశాల కూడళ్లలో అధ్యాపక బృందంతో కలిసి మొక్కలను నాటారు. ప్రకృతి పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తూ, వాతావరణ, భూకాలుష్య నివారణకు, వన్యప్రాణుల సంరక్షణకు విద్యార్థులు వినూత్న ఆలోచనలతో నూతన డిజిటల్ ఆవిష్కరణలను అన్వేషించాలని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాస రావు, కళాశాల యెన్. ఎస్. ఎస్ యూనిట్స్ కో–ఆర్డినేటర్స్ డా. ఈ. నాగేశ్వర రావు, డా. కె. ఉపేంద్ర చౌదరి, డా. డి. కొండలరావు, డా. ఎమ్. అనిత, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# బాజీ బాబా దర్గా నిర్వహణ ప్రక్షాళన చేయాల్సిందే

- **స్టేట్ వర్ఫ్బ బోర్డ్ చైర్మన్ షేక్ హాజీ అబ్దుల్ అజీజ్**
- **దర్గా ప్రాంగణం అణువణువు పరిశీలించిన చైర్మన్**
- **పారిశుద్ధ్య నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్**







**పెదకాకాని మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన హజరత్ సయ్యద్ బాజీ షాహిద్ ఔలియా దర్గా నిర్వహణపై రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దర్గాను సందర్శించిన చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రాంగణమంతా కలియతిరిగారు దర్గా ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు దర్గాలో ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు ఉపయోగిస్తే భక్తుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయవద్దని దర్గా ఈవోను సూచించారు. దర్గాలో భక్తులకు తాగునీరు మరుగుదొడ్లు ఉచితంగా అందించాలని సూచించారు దర్గాలో పొంగలి షెడ్ పరిశీలించిన చైర్మన్ పొంగలి షెడ్డు నిర్వహణ అధ్వానంగా ఉందని పేర్కొన్నారు అనంతరం దర్గా తూర్పు భాగాన ఉన్న బావిని మసీదును ఖాళీ ప్రాంగణాన్ని పరిశీలించారు దర్గా ప్రాంగణంలో నివాసం ఉంటున్నవారి వద్దకు వెళ్లి ఎందుకు ఇక్కడే నివాసం ఏర్పరచుకొని ఉండాల్సి వచ్చిందో విచారించారు. అనంతరం హజరత్ మహబూబ్ సుభాని దర్గాను పరిశీలించారు దర్గాపై వచ్చే ఆదాయం భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి ఖర్చు చేయాలని పేర్కొన్నారు దర్గా ప్రాంగణంలోని ముస్లిం స్మశాన వాటికను పరిశీలించారు ఒక క్రమంలో లేకుండా అస్తవ్యస్తంగా ఉన్న దుకాణాలను మార్చాలని సూచించారు దర్గా కార్యనిర్మాణ అధికారి కాజా మస్తాన్ సాహెబ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో మాట్లాడుతూ తాను నెలరోజుల క్రితం దర్గా ఈవోగా బాధ్యతలు స్వీకరించానని చేయాల్సిన పనులను క్రమ పద్ధతిలో చేసుకుంటూ వస్తున్నానని త్వరలో దర్గా ప్రాంగణం అంతా ఆహ్లాదకరంగా తయారు చేస్తానని చేపట్టాల్సిన పనుల గురించి కావలసిన నిధుల గురించి చైర్మన్ తో చర్చించారు గుంటూరు వర్క్ బోర్డ్ సూపరిండెంట్ షేక్ హుస్సేన్ దర్గా అభివృద్ధికి ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చేపట్టాల్సిన కార్యక్రమాలను స్టేట్ వర్ఫ్బ బోర్డ్ చైర్మన్ హాజీ అబ్దుల్ అజీజ్‌కు వివరించారు అనంతరం దర్గా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఎంతో ప్రాముఖ్యత కలిగిన హజరత్ బాజీ షాహిద్ దర్గా నిర్వహణ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అధ్వానంగా ఉందని దర్గా నిర్వహణను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు దర్గాలో ఒక మాస్టర్ ప్లాన్ లేకుండా ఎక్కడబడితే అక్కడ కట్టడాలు ఖాళీ ప్రదేశాలు చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయని వాడిని తొలగించి ఇంజనీరింగ్ విభాగం చేత మాస్టర్ ప్లాన్ ఏర్పాటుచేసి దానికి అనుగుణంగా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు దర్గాకు వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ కేటాయింపులకు కృషి చేస్తామని పేర్కొన్నారు భక్తులు రాత్రులు దర్గా దగ్గర నిద్రించడానికి కావాల్సిన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు భక్తులు ఎంతో పవిత్ర భావంతో దర్గాకు వస్తారని వారి అంచనాలకు తగ్గట్టుగా దర్గాలో భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మాపై ఉందని అన్నారు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న దర్గా ముజావర్ల సమస్యను కూడా పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు సుమారు రెండు కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి పెదకాకాని హజరత్ బాజీ షాహిద్ ఔలియా దర్గాను పర్యాటక కేంద్రంగా తయారు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు దర్గా ప్రాంగణంలో కొత్తగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు దర్గాలో భక్తులకు కావలసిన ప్రాథమిక సౌకర్యాలు కూడా లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు దర్గాలో ఖాళీగా ఉన్న ప్రాంతాన్ని వచ్చిన భక్తుల పిల్లలు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్నుగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దర్గాల పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంట్రల్ ఏర్పాటు చేసి అందులో మహిళలకు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి టైలరింగ్ వంటి రంగాలలో మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు ప్రతి అకాడమిక్ సంవత్సరానికి ప్రతిభావంతులైన విద్యార్థులకు రెసిడెన్షియల్ ఇంటర్ మీడియట్ విద్యను ఉచితంగా ఏర్పాటు చేయదల్చామని పేర్కొన్నారు అలాగే ప్రతి సంవత్సరం యుపిఎస్సి వంటి పరీక్షలకు 100 మంది విద్యార్థులను తయారు చేయాల్సిన లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు స్థానిక ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ దర్గా అభివృద్ధికి సూచించిన ప్రతిపాదనలను కూడా పరిశీలనలోకి తీసుకొని అమలు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి వర్ఫ్బ బోర్డ్ ఆస్తుల పరిరక్షణకు కృషి చేస్తుందని అందులో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు అనంతరం స్థానిక నాయకులు మోసిన్ ఆలపాటి సత్యనారాయణ దర్శి భాస్కరరావు తదితరులతో సమావేశమైన చైర్మన్ దర్గా అభివృద్ధి పై వారి సూచనలను అడిగి తెలుసుకున్నారు స్థానిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

# నాయకులు ప్రజలకోసం మారాలి : ప్రత్తిపాటి

**– కొండవీడు కోట ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం ప్రత్తిపాటి**



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రం కొండవీడు కు వచ్చే నాలుగేళ్లలో పూర్వవైభవం తీసుకు రావాలన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని, గత పాలకులు షో చేశారు తప్ప.. ప్రజలకు, రాష్ట్రానికి చేసిందేమీ లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. ప్రజల గురించి పట్టించుకోని వారిని నమ్మి గతంలో ఎంత నష్టపోయారో, భూముల ధరలు ఎంత కోల్పోయారో ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా యడ్లపాడు మండలంలోని మైదవోలు, కొండవీడు, కొత్తపాలెం గ్రామాల్లో పర్యటించారు. కొండవీడు, మైదవోలులో రూ. 24లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లు ప్రారంభించిన ప్రత్తిపాటి, కొత్తపాలెంలో మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే వైసీపీవారికి మేలు జరుగుతుంది. సుదీర్ఘకాలం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే టీడీపీవారితో పాటు వైసీపీ వారికి కూడా మేలు జరుగుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి భూములధరలు పెరిగి అందరికీ మంచి ఆదాయం వస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దూరదృష్టితో ఆలోచించే చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారన్నారు. కొండవీడు సహా మండలంలోని పంచాయతీలన్నీ టీడీపీ, మిత్రపక్షాలు గెలవాలంటే అందరూ ఐకమత్యంతో పనిచేయాలన్నారు. కొండవీడులో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల వారి జీవితాలు బాగుపడాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. జగన్ గత ఐదేళ్లలో మీకు ఏం చేశాడో మీరే ఆత్మపరిశీలన చేసుకోవాలని.. ఇచ్చిందెంతో దోచుకున్నదెంతో ఆలోచించుకోవాలన్నారు. ఒక్కసారి అని నమ్మి ఓటేసినందుకు గ్రామాల్లో ఒక్క మంచిపని, ప్రజలకు ఉపయోపడే పని ఏమీ చేయలేదన్నారు. కొండవీడు ఉత్సవాలు రాష్ట్రస్థాయిలో నిర్వహించేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, చంద్రబాబు నాయకత్వంలో కోటను ప్రపంచపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మారిన రాజకీయాలకు అనుగుణంగా అందరూ మారాలి. ఆధిపత్య ధోరణి వదిలేసి, అభివృద్ధికోసం పనిచేయండి. 15 ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే, ప్రజల జీవితాలే మారిపోతాయని, మన బిడ్డల భవిష్యత్ బాగుపడుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో టీడీపీ రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో మేలుచేసిందని, చేసింది చెప్పుకోలేకనే ఓడిపోయామన్నారు. దుర్మార్గపు పార్టీ మరలా అధికారంలోకి రాకుండా ఉండాలంటే నాయకులు వ్యక్తిగత ప్రయోజనాలు పక్కనపెట్టి, రాష్ట్రభవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. పేదరికం లేని సమాజం కోసమే చంద్రబాబు పీ–4 పథకాన్ని తీసుకొచ్చారన్నారు. పంతాలు, పట్టింపులు లేకుండా మారిన రాజకీయాలకు అనుగుణంగా గ్రామ, మండల నాయకులు కూడా మారాలని ప్రత్తిపాటి సూచించారు. ఆధిపత్య ధోరణితో ఎవరూ బాగుపడరని, వారు నష్టపోవడంతో పాటు రాష్ట్రానికి కూడా నష్టం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కందిమళ్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నక్కా పోతురాజు, నక్కా వెంకటేశ్వర్లు, షఫీ, శివకోటి, సిలారు, రత్నాల రంగారావు, దుర్గా రావు, రామారావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# AI-IoT బూట్‌క్యాంప్ వలన చాలా ఉపయోగం ఉన్నది

**వట్టిచెరుకూరు మేజర్ న్యూస్ :** AI-IoT బూట్‌క్యాంప్ వలన విద్యార్థులకు చాలా ఉపయోగం ఉన్నదని, కళాశాలలో విద్యార్థులకు బూట్‌క్యాంప్ గురుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ కె వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఉదయం స్థానిక మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో వట్టిచెరుకూరు, ECE విభాగం మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం AI-IoT బూట్‌క్యాంప్ 6 రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ బూట్‌క్యాంప్ విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడే విధంగా ఉంటుంది. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ యుగంలో, విద్యార్థులు స్వయంగా ఆలోచించే శక్తిని పెంచుకోవాలి, కృత్రిమ మేధ మరియు ఐఓటీ వంటి రంగాల్లో ప్రావీణ్యం సాధిస్తే పరిశ్రమలో విశేష అవకాశాలు లభిస్తాయని అన్నారు. విభాగాధిపతి డి. విజయ సారధి మాట్లాడుతూ, విద్యార్థులకు డీప్ లెర్నింగ్, సెన్సర్






ఇంటిగ్రేషన్, క్లౌడ్ కనెక్టివిటీ, డేటా ప్రాసెసింగ్ తదితర అంశాల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం ద్వారా నూతన ఆవిష్కరణలకు దారితీసేలా ఈ శిక్షణ రూపొందించామన్నారు. Make Skilled CEO మధు పర్వతనేని మాట్లాడుతూ, పరిశ్రమ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు స్కిల్ డెవలప్మెంట్ అవసరం ఎంతైనా ఉందని, ఈ బూట్‌క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో ప్రాబ్లమ్ సోల్వింగ్, ప్రోటోటైప్ డెవలప్‌మెంట్, డిజైన్ థింకింగ్ వంటి అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఆగస్ట్ 2, 2025 వరకు కొనసాగుతుంది. చివరిరోజున విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రదర్శన జరగనుంది. ఈ కార్యక్రమం ఆగస్ట్ 2, 2025 వరకు కొనసాగుతుంది. చివరిరోజున విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రదర్శన జరగనుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జెట్టి అప్పారావు, ECE విభాగాధిపతి డాక్టర్ డి.విజయ సారధి, Make Skilled CEO మధు పర్వతనేని, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# మాకు ప్రాణం హాని ఉంది నన్ను రక్షించండి

**– ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన కృపవరం**

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం ప్రతిపాడు నియోజకవర్గానికి సంబంధించిన ఏటుకూరు గ్రామానికి చెందిన ఎన్. కృపవరం గత నాలుగు సంవత్సరాలు నుంచి శివకుమార్ అనే వ్యక్తి దగ్గర పనిచేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన సాయికుమార్, కృపావరం మధ్య భేదాభిప్రాయాలు రావడంతో కృపవరం పది రోజుల క్రిందట నల్లపాడు పోలీస్ స్టేషన్ లో సాయి కుమార్ మీద ఫిర్యాదు చేయగా నల్లపాడు పోలీసులు వారి ఇరువురి మీద బైండోవర్ చేశారని తెలిపారు. కృపావరం యజమాని శివకుమార్ సాయికుమార్ మీద పెట్టిన కేసు వాపస్ తీసుకోవాలని బెదిరిస్తున్నాడని సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎన్ కృపావరం మాట్లాడుతూ శివకుమార్ అనే వ్యక్తి ఏటుకూరు గ్రామంలోనే ఉంటూ తన యజమానికి ఉన్న ఏడు, ఎనిమిది లారీలకు పనుల నిమిత్తం కొరకు తన వద్ద రూ. 7 లక్షల 50 వేల తీసుకున్నాడని అది అమౌంటు రెండు విధాలుగా ఆన్లైన్ ద్వారా పంపించడం జరిగిందని అన్నారు. తిరిగి తన నగదు



ఇప్పించమని అడుగుతుంటే మీకు ఇవ్వాల్సిన అవసరం లేదు మీరు కేసులు పెట్టుకుంటే పెట్టుకోండి మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు చెప్పటమే కాకుండా సాయికుమార్ చేత అనేక రకాలుగా వాట్సఅప్ కాల్స్ వీడియో కాల్స్ ద్వారా అనేక రకాలుగా కుటుంబ సభ్యులతో కలిసి తిరగటం మొదలు పెట్టారని తెలిపారు. మొత్తం రూ. 7 లక్షల 50 వేల డ్వాక్రా మహిళలు ద్వారా ఆ డబ్బు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత కొంతకాలంగా డబ్బులు ఇవ్వమని అడుగుతుంటే ఇవ్వటం లేదని చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆయన ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

# పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

**– జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 148 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ–ఓపెన్ కాకుండా పరిష్కార చర్య



లు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరి



తగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎస్పీ

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్ధిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 96 ఫిర్యాదులు అందాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన సిరికొండ నాగలక్ష్మి అను ఆమెకు విశాఖపట్నం లోని కంచరపాలెం నకు చెందిన మిడిదొడ్డి కిషోర్ కుమార్ తో 2020 వ సంవత్సరంలో వివాహం అయినట్లు, వివాహం అయిన రెండవ సంవత్సరం నుండి ఫిర్యాది భర్త ఎదురింటి నిరోషాతో అక్రమ సంబంధం పెట్టుకొని కలిసి జీవిస్తున్నట్లు, దీనిని గమనించిన ఫిర్యాది నిరోషాను తన భర్తను అడగగా ఫిర్యాదిని నానా విధాలుగా హింసించి, ఫిర్యాదిని మరియు వారి సంతానం అయిన చిన్న పిల్లవాడిని ఇంట్లో ఉంచి తాళం వేసి ఫిర్యాది అత్తమామలు మరియు భర్త పనులకు వెళ్లేవారు. రెండు సంవత్సరాల పాటు ఫిర్యాదిని కానీ పిల్లవాడిని కానీ బయటకు రానివ్వక ఇంటిలోనే నానా రకాలుగా కొట్టడం వివిధ రకాలుగా దూషించడం చేసేవారు. ఇది భరించలేక ఫిర్యాది తన పుట్టింటికీ దేచవరం గ్రామం పారిపోయి వచ్చినట్లు, ఫిర్యాది వచ్చేటప్పుడు తన కుమారుడైన రోహన్ష్‌ను ఫిర్యాది భర్త బలవంతంగా ఫిర్యాది వద్ద నుండి లాగుకొని తన్ని పంపినట్లు, కావున తన భర్త వద్ద నుండి తన బిడ్డను ఇప్పించి తగిన న్యాయం చేయవలసినదిగా ఈ రోజు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగి అతనికి ట్రావెల్స్ లో పన మరియదాసు పరిచయమైన లో బస్సు




కొనుగోలు చే తగ్గి ఫిర్యాదినీ పమిడిపాడు గ్రామానికి చె 4,20,000/– రూపాయలు తదుపరి సదరు ట్రావెల్స్ లో బస కరోనా కారణంగా ట్రావెల్స్ ఆగిపోవ తెగ వేసి చెప్పినందుకు సదరు దరియావలి ఇచ్చాను. వ్రాయించుకు రూపాయలు ఫైనల్



సెటిల్మెం సరిపోతుంది ఇం ఇస్తేనేమాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందినటువంటి తీర్ధాల రాజ్యమ్మ అను ఆమె శ్రీ ప్రసన్నాంజనేయ డ్వాక్రా గ్రూపు నందు రెండవ లీడర్ గా ఉన్నట్లు, డ్వాక్రా లోను పదిమందికి కలిపి 8,30,000/– రూపాయలు తీసుకున్నట్లు, డ్వాక్రా కింద తీసుకున్న లోన్ తాలూకా అమౌంట్ అంతయు చెల్లించినందున ఖాళీ నోటు ఇప్పించ వలసిందిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు భోజన ఏర్పాట్లు చేశారు.

# రైతులు పంటల బీమా అవగాహన కార్యక్రమం

**– పాల్గొన్న ఏవో సుబ్బారెడ్డి**






**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని గుడిపూడి గ్రామంలో "పునర్వ్యవస్థీకరింపబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం" "ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం" గురించి మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (AIC) ద్వారా కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే వాతావరణ ప్రతికూల మార్పులతో పంట నష్టం నుండి కలిగే ఆర్థిక ఇబ్బందుల నుండి రైతులను ఆదుకొనుటకు "పునర్వ్యవస్థీకరింపబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం" ఖరీఫ్ –2025 నుండి అమలు చేస్తున్నది. కావున సత్తెనపల్లి మండలంలో ప్రత్తి పంటను సాగు చేసే రైతులు ప్రత్తి పంటకు భీమా కొరకు ఎకరాకు ప్రీమియం రూ. 1900/. చెల్లించి మీ యొక్క ప్రత్తి పంటకు భీమా చేసుకోవాలని సూచించారు. ఒకవేళ వాతావరణ ప్రతికూల మార్పులతో పంట నష్టం కలిగినట్లయితే భీమా మొత్తం రూ. 38000/. పొందవచ్చని తెలియ జేశారు. ఈ పంటల భీమా పథకం పొందటం కొరకు వ్యవసాయ రుణం పొందిన రైతులు మీ యొక్క బ్యాంకు శాఖా ద్వారా భీమా ప్రీమియంను చెల్లించవచ్చు. వ్యవసాయ రుణం పొందని రైతులు మీ యొక్క దగ్గర లోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా మీ సేవా సెంటర్ లేదా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రం నందు సిబ్బందిని సంప్రదించి పంటల భీమా చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క "పునర్వ్యవస్థీకరింపబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం" యొక్క గడువు చివరి తేదీ 31.7.2025. కావున రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పంటల భీమా పథకం ద్వారా పప్పు ధాన్యాలు మరియు ఎండు మిరప పంటను జూలై 31,2025 తేదీ లోపు పంటల భీమా కొరకు ప్రీమియం చెల్లించాలని సూచించారు. వరి పంటను సాగు చేసే రైతులు ఆగస్టు 15, 2025 లోపు పంటల భీమా కొరకు ప్రీమియం చెల్లించాలని సూచించారు. పప్పు ధాన్యాలు కు రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరాకు రూ. 40/బి చెలించినచో పంట దిగుబడి తగ్గినట్లయితే దాని ఆధారంగా భీమా మొత్తం రూ. 20000/బి పొందవచ్చని తెలియ జేశారు. ఎండు మిరప పంటను సాగు చేసే రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరాకు రూ. 360/బి చెలించినచో పంట దిగుబడి తగ్గినట్లయితే దాని ఆధారం గా భీమా మొత్తం రూ. 90000/బి పొందవచ్చని తెలియ జేశారు. వరి పంటను సాగు చేసే రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరాకు రూ. 80/బి చెలించినచో పంట దిగుబడి తగ్గినట్లయితే దాని ఆధారం గా భీమా మొత్తం రూ. 40000/బి పొందవచ్చని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టి డి పి నాయకులు కొనకంచి పుల్లారావు , గద్దె అప్పారావు , PACS ఛైర్మన్, మేదురి రవీంద్ర బాబు , అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు ఏ సుబ్బారావు , నింగయ్య , ఏ ఇ వో జానీ భాషా , వి హెచ్ ఏ శాంతి రైతులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈవోగా సత్యనారాయణ సింగ్

**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :**

చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారిగా బి.సత్యనారాయణ సింగ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట లోని శ్రీరామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్‌గా పనిచేస్తున్న ఆయనకు అదనపు బాధ్యతగా ఎంఈవో గా పదోన్నతి పై వచ్చారు. ఆఫీసులో రిజిస్టర్‌లో సంతకం చేసి,ఆఫీస్ సిబ్బందితో పరిచయం చేసుకున్న అనంతరం బొప్పూడి గ్రామంలోని ఎంపీపీ.ఎస్. అజాద్ ప్రాథమిక పాఠశాలను,అదే ప్రాంగణంలోని ఉర్దూ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు, పాఠశాల రికార్డులను,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులను నాణ్యత గురించి అడిగి తెలుసుకొని,పాఠశాల బాత్రూమ్స్ ను పరిశీలించారు.



## అన్న క్యాంటీన్లలో వసతులపై దృష్టి పెట్టండి
### కమిషనర్ ఆదేశం




**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం నల్లచెరువు రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని అన్న క్యాంటీన్లలో సమగ్ర మౌలిక వసతులు ఉండేలా నోడల్ అధికారులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధానంగా లైట్లు, త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. క్యాంటీన్ పరిసరాల్లో సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వర్కింగ్ కండిషన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా క్యాంటీన్ సిబ్బందికి సహకరిస్తూ, నిర్దేశిత విధానంలో ఆహారం తీసుకోవడం, తిన్న ప్లేట్ లు పెట్టడం చేయాలన్నారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా డాక్టర్ లావు రత్తయ్య పుట్టినరోజు వేడుకలు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన, ఫౌండేషన్ డే వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన, ఫౌండేషన్ డే వేడుకలను పురస్కరించుకుని విజ్ఞాన్స్ విద్యాసంస్థల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు మాత్రమే తారతమ్య భేధాలు లేకుండా శుభాకాంక్షలు తెలియజేస్తారని అన్నారు. విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తే తాను ఇంకా ఎక్కువ సంతోషిస్తామని తెలియజేశారు. విద్యార్థులతో తనకున్న అనుబంధం మాటల్లో వర్ణించలేనిదని, అందుకోసమే ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును ఇలా విద్యార్థుల మధ్య జరుపుకోవడానికి ఇష్టపడతానని పేర్కొన్నారు. సాధారణ ఆలోచనలతో కాకుండా క్రియేటివ్‌గా ఆలోచిస్తేనే విజయం సాధించగలరని విద్యార్థులకు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలోనే విద్యార్థులు సరైన దిశగా ఎదగలగరనే సిద్ధాంతాన్ని తాను మొదటి నుంచి నమ్ముతున్నానని చెప్పారు. అదే సూత్రాన్ని తాము ప్రతి పాఠశాల, కళాశాలల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. కాబట్టే తమ విద్యార్థులు ఎన్నో అద్భుతాలు చేయగలుగుతున్నారని పేర్కొన్నారు. తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విజ్ఞాన్ సిబ్బంది కురిపిస్తున్న అభిమానం వల్లనే తాను దినదినం మరింత ఉత్సాహంగా శ్రమించడానికి కావాల్సినంత శారీరక శక్తిని, మానసిక శక్తిని ఇస్తున్నాయన్నారు. జీవితంలో ఎవరైనా సరే ఉన్నత స్థాయికి చేరాలంటే వారు ఎదుర్కొనే కష్టాలు, చేసే త్యాగాలను బట్టే వాళ్లకు ఫలితం లభిస్తుందన్నారు. అనంతరం పుట్టిన రోజు కేక్ కట్ చేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో సత్తాచాటిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఎన్విదా సీనియర్ ఏఎస్ఐసీ మేనేజర్ మౌనిక, వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ ఎల్. రాణి రుద్రమదేవి, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, లారా ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే.మోహన్‌రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షేమం కొరవడిన సంక్షేమ హాస్టళ్లు

- **వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య**
- **రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన హాస్టళ్ళ బాట**
- **గుంటూరులో ఎస్సీ, బీసీ కళాశాల విద్యార్థుల వసతిగృహాలు సందర్శన**
- **అధ్వాన్న పరిస్థితులపై ఆందోళన**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సంక్షేమ హాస్టళ్లలో క్షేమం కొరవడిందని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆరోపించారు. నాడు జగన్ హయాంలో అన్ని వసతులతో అలరారిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన వసతిగృహాలు నేడు కూటమి పాలనలో సమస్యల వలయంలో కునారిల్లుతున్నాయని విమర్శించారు. బొద్దింకల భోజనం, కాళ్ళజెర్రి కర్రీ, బల్లుల సాంబారుతో పేద విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపు మేరకు వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమం మొదలైంది. నాలుగు రోజుల పాటు విస్తృతంగా జరిగే ఈ కార్యక్రమం తొలిరోజైన సోమవారం గుంటూరు జిల్లా వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సి హెచ్ వినోద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పానుగంటి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ క్రమంలో తొలుత రాజాగారి తోటలోని బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్, తర్వాత హయ్యర్ హాల్ కాంపౌండ్‌లోని ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ సందర్శించి అక్కడి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేశారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై అక్కడ వారు ఎదుర్కొంటున్న ఇక్కట్ల గురించి స్వయంగా వారినే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ వసతి గృహం సందర్శించినా... నీళ్ళ చారు, నేలపై నిద్ర, దోమల మోతతో విద్యార్థుల అవస్థ వర్ణనాతీతం అని వ్యాఖ్యానించారు. పంపిణీకి నోచని దుప్పట్లు, దోమ తెరలు, కుళ్ళిన కూరగాయలతో వంట, పురుగుల పాలు, అందని కాస్మొటిక్ ఛార్జీలు వెరసి అన్ని హాస్టళ్లలో సమస్యలు తిష్ట వేసుకుని కూర్చున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం మాత్రం కేవలం కళ్ళబొల్లి మాటలకే పరిమితమై పేద విద్యార్థులకు ప్రత్యక్ష నరకాన్ని చవి చూపిస్తోందని మండిపడ్డారు. ఈ విషయంలో సాక్షాత్తూ రాష్ట్ర హైకోర్టు తప్పు పట్టినప్పటికీ కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా రాష్ట్రంలోని 3878 ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లోని 6,35,864 మంది విద్యార్థులు అనేక ఇక్కట్ల నడుమ చదువుపై శ్రద్ధ వహించలేక పోతున్నారని ఆవేదన చెందారు.

గుంటూరులో తాము సందర్శించిన హాస్టళ్లు రాష్ట్రంలోని ఇతర హాస్టళ్ల దుస్థితికి ధర్పణం పడుతున్నాయని పానుగంటి ధ్వజమెత్తారు. హయ్యర్ హాల్ కాంపౌండ్‌లోని ఎస్సీ కళాశాల విద్యార్థుల వసతిగృహంలోకి వెళ్ళడానికి అసలు అనువైన దారే అక్కడ లేదని ఆరోపించారు. విరిగిపోయిన మెట్లతో పై అంతస్థులో ఉన్న సదరు హాస్టల్‌కి చేరుకోవడమే పెద్ద టాస్క్ అని పేర్కొన్నారు. ఇక లోపలికి వెళ్ళాక కనీసం తలుపులు కూడా లేని ఆ గదుల్లో పెచ్చులూడిన పైకప్పు ఎప్పుడు ఊడి తమ మీద పడుతుందా... అన్న భయాందోళన మధ్య బిక్కు బిక్కుమంటూ బతుకుతున్న విద్యార్థులు కనిపిస్తారని తెలిపారు. వర్షం పడితే కారే గదులు, తలుపులు లేక అధ్వాన్నంగా మారిన మరుగుదొడ్లు, దుర్వాసనతో అపరిశుభ్రంగా ఉన్న వంట మనుషులు లేని వంటగది, కనీసం మంచినీరు కూడా లేని దారుణమైన దుస్థితిలో కొట్టుమిట్టాడుతోందని ఆయన వెల్లడించారు. ఇక రాజాగారితోటలోని బీసీ కళాశాల విద్యార్థుల వసతిగృహంలో ఈ సమస్యలతో పాటు ప్రతి రోజూ పాచిపట్టిన పులిహోర, పురుగుల పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని నిందించారు. కేవలం రెండు లీటర్ల పాలను 80 మంది విద్యార్థులకు పంచుతున్న ప్రపంచ వింతను కేవలం అక్కడ మాత్రమే చూడగలమని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో హాస్టల్ విద్యార్థులతో కూటమి ప్రభుత్వంపై దండయాత్ర చేస్తామని పానుగంటి చైతన్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రీజనల్ కో ఆర్డినేటర్ విఠల్, గుంటూరు నగర అధ్యక్షుడు రవి, గుంటూరు తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు సాజిద్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజేష్, కిరణ్, కరీం, కార్యదర్శి అరుణ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బాజి, ప్రభు, హొసన్నా, వినోద్, వర్మ, అబ్దుల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభం



**చేబ్రోలు, మేజర్ న్యూస్** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్యలు రిబ్బన్ కట్ చేసి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ %–% హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కూడా కుదిరిందని సోమవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావుతో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చునన్నారు. ప్రస్తుతం రక్షణ మరియు అంతరిక్ష రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ%–%అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. పరస్పర ఆసక్తికరమైన అత్యాధునిక రంగాల్లో విద్యా మరియు పరిశోధన సహకారం ద్వారా కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తామన్నారు. నాణ్యమైన పరిశోధనా పత్రాలను ప్రచురించడం, జాతీయ మరియు అంతర్జాతీయ పేటెంట్లను పొందేలా కృషి చేస్తామన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకులను ఫ్యాకల్టీ ఇమ్మర్షన్ ప్రోగ్రాం, క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌లు లేదా పరస్పర అంగీకారంతో ఏదైనా ఇతర శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. అనంత్ టెక్నాలజీస్ ఉద్యోగులకు విజ్ఞాన్స్ వర్సిటీలో ఎంటెక్ (రీసెర్చ్), ఎంబీఏ (రీసెర్చ్), పీహెచ్‌డీ, అండర్ గ్రాడ్యుయేషన్ నుంచి పీహెచ్‌డీ కోర్సుల్లో చేరేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ మరియు అనంత్ టెక్నాలజీ లిమిటెడ్‌ల ప్రయోగశాలల మౌలిక వసతులను మరియు ఇతర వసతులను పరస్పర అంగీకారంతో వినియోగించుకోవచ్చున్నారు ఈ సందర్భంగా అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను రక్షణ మరియు స్పేస్ టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ వర్సిటీ ఈసీఈ డిపార్ట్‌మెంట్‌లోని ఇద్దరు అధ్యాపకులకు రెండు ప్రాజెక్ట్‌లను కూడా మంజూరు చేశారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ లిమిటెడ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేయండి

**మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**

**నరసరావు పేట, మేజర్ న్యూస్:** సంక్షేమ వసతి గృహాలను మండల స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. జిల్లాలో మార్గదర్శకులు, బంగారు కుటుంబాల ఎంపిక కోసం నిర్వహిస్తున్న పి4 గ్రామ సభలను మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో వివిధ అంశాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రేపు సాగర్ నీటి జలాల విడుదల చేయనున్న విషయాన్ని తహసీల్దార్లు స్థానికంగా ప్రచారం కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు.